నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు

– జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి : నేడు బుధవారం తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మరియు వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 16న (నేడు) బుధవారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 16 అక్టోబరు 2024 | 8 పేజీలు

జిల్లాలో... భారీ వర్షాలు

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

భారీవర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరిక లతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలో వర్షాల వల్ల ఎలాంటి ప్రాణా ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మండల స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారులు అందరూ నిర్ణీత కేంద్రాల్లో ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని కలెక్టర్ కలెక్టర్ సూచించారు.

– వార్త 2వ పేజీలో

వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా

అన్ని ఏర్పాట్లుచేశాం

– వార్త 8వ పేజీలో

భూసేకరణ పనుల పురోగతి

వేగవంతంచేస్తాం

– వార్త 8వ పేజీలో

పునరావాస కేంద్రాలను ...

సద్వినియోగం చేసుకోండి

– వార్త 2వ పేజీలో

మత్స్యకార గ్రామాలను

సందర్శించిన ఆర్డీఓ

– వార్త 3వ పేజీలో

అయ్యో...!

నిబంధనలు మీకు వర్తించవా..?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:

నిజం ఇది నమ్మండి. ముక్కంటి సాక్షిగా రాత్రి కలలో వచ్చినవి ఉదయం అమలుచేసే అధికారులు శ్రీకాళహస్తీశ్వరా లయంలో ఉన్నారు. అవకాశాలు, సాధ్యా సాధ్యాలను పరిశీలించకుండా ఎవరినీ సంప్రదించకుండా తోచినట్లుగా వ్యవహరిస్తున్నారు. సంప్రదాయం పేరుతో భక్తులకు నిబంధనలు పెడుతున్నారు. ఆదాయానికి తూట్లు పొడుస్తున్నారు. స్వ కార్యం అయితే మాత్రం ఎటువంటి నిబంధనలు వర్తించవు. ఎవరు అడ్డు చెప్పడానికి వీలు లేదు. ఆదివారం ఆలయ అధికారి ఒకరికి పెళ్లిరోజు కావడంతో అంతా హడావుడిగా మారిపోయింది. ఆయనకు సంబంధించిన బంధువులు, స్నేహితులు సుమారు 25 మంది రావడంతో ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేశారు. అందరికీ ప్రత్యేక దర్శనం కూడా జరిగింది. అతిథి గృహంలో ప్రత్యేక గదులను కేటాయించారు. సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేయించారు. స్థానికులు కూడా టికెట్లు కొనుగోలు చేసి సాధారణ క్యూ లైన్లో వెళ్లాలని నిబంధన పెట్టిన అధికారులు తమ బంధు వర్గానికి రాచ మర్యాదలు చేయడం ఎంతవరకు సమంజసమో...? దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఆధార్ కార్డులులేని గిరిజనులకు

తక్షణమే ఆధార్ సేవలు అందించాలి

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : తహశీల్దార్లు, ఎంపిడిఓ లు సమన్వయం చేసుకొని ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు కు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లోని ఆర్ డి ఓ లు అన్ని మండలాల తహశీల్దార్లు,ఎంపీడీఓలతో ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఇంక ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేయుటకు మండల తహసిల్దార్లు, ఎంపీడీఓలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే తప్పని సరిగా

2లో

భారీ వర్షాలు

విశాలాంధ్ర – చిత్తూరు : భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్లో ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ 24 గంటలపాటు పనిచేసే విధంగా సిబ్బంది నియమించారు. ముందస్తు జాగ్రత్తగా జిల్లాల బలహీనంగా ఉన్న చెరువులు కుంటలు వద్ద ఇరిగేషన్ శాఖ అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ మరింత అప్రమత్తంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టారు. జిల్లాల బుధవారం కూడా పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలకు సెలవు ప్రకటించారు.భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయి లో పరిస్థితుల పై ప్రతి మూడు గంటలకు ఒకసారి నివేదికను అందివ్వాలని మండలస్థాయి అధికారులను కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. బుధవారం, గురువారం రోజుల్లో భారీ వర్షాలు చూసే అవకాశం ఉన్నందున మరింత అప్రమత్తంగా ఉండాలని క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.విపత్తు పరిస్థితులను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు . ఎక్కడైనా ఎలాంటి సంఘటనలు చేసుకున్న వెంటనే నెంబర్ కి 9491077356., 08572-242777 లకు ఫోన్ చేసి వివరాలు అందించాలని అధికారులు సూచించారు.

తక్షణమే ఆధార్ సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి) ఆధార్ కార్డు అవసరమని తెలిపారు. జిల్లాలో ఆధార్ కార్డులు లేని గిరిజన ప్రజల ను గుర్తించి వారికి ఆధార్ కార్డులు మంజూరు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని మండలాల స్థాయి అధికారుల ను ఆదేశించారు. ఆధార్ కార్డు మంజూరుకు మొదటిగా జనన ధ్రువీకరణ పత్రం అవసరమని, ఇది లేని వారికి ఎంపీడీ ఓలు జనన ధ్రువీకరణ పత్రమును మంజూరు చేయాలన్నారు.సంచార ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఇంకా ఆధార్ కార్డులు లేని గిరిజనుల ను గుర్తించి వారికి ఆధార్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జనన ధ్రువీకరణ పత్రం లేనివారికి ఎంపీడీఓలు నిర్ధారించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలని,వి ఆర్ ఓ లు, పంచాయతీ సెక్రటరీ లు ఆధార్ నమోదు కు సచివాలయ పరిధిలో ఆధార్ కార్డులు లేని గిరిజనుల జాబితా తయారు చేయాలన్నారు. ఆధార్ కార్డు పొందడం వల్ల వాటికి రేషన్ కార్డు, ఆరో గ్యశ్రీ, పెన్షన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అవకాశం ఉంటుం దన్నారు .మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి వంద శాతం గిరిజనులకు ఆధార్ కార్డులు ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారుల ను ఆదేశించారు.

ప్రధాన మురుగు కాలువలపై దృష్టి సారించండి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన మురుగు కాలువలపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాయుడుపేటలో పట్టణంలో అడుగు స్థలం వేలాదిరూపాయలు పలుకుతుండడంతో, ప్రధాన మురుగు కాలువలు ఆక్రమణకు గురైనాయి. విన్నమాల పంట కాలువ రోజురోజుకి కుచించు చుకుపోయి దాని స్వరూపాన్ని పూర్తిగా కోల్పోయిన విషయం తెలిసిందే.అదే కోవలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి రైల్వే ట్రాక్ వరకు ఉన్న ప్రధాన మురుగు కాలవలపై ఇటీవల కాలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో,మురుగునీరు పట్టణ వెలుపలకు వెళ్లే అవకాశం తగ్గిపో తోంది.ప్రధాన మురికి నీటికాలువను కబ్జాదారులు పూడ్చేసిన నేపథ్యంలో,భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ మురికి నీరు అక్కడే నిల్వ ఉండే అవకాశం ఉంది.ఉన్నతాధికారులు కాలువల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నప్పటికీ,కిందిస్థాయి అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.భారీ వర్షాలకు నాయుడుపేట పట్టణంలో మురికి నీరు నిలిచిపోయి ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుంది. ఇకనైనా అధికారులు స్పందించి ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా కబ్జా చేసి పూడ్చేసిన ప్రధాన మురికినీటి కాలువను పూడిక తీసి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది.

రైతులకు అవగాహన సదస్సు : ఏవో ప్రవీణ

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని కొత్తూరు, పెళ్లకూరు గ్రామాలలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా ఏడి ధనుం జయులు పాల్గొనడం జరిగింది. ధనుంజయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులందరికీ అవగాహన కల్పించి రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ధనుంజయులు పేర్కొనడం జరిగింది. రబ్బీ కాలంలో వరి నారు మడి నుండి కోత వరకు చేయవలసిన పద్ధతులు తీసుకోవలసిన జాగ్రత్తలు రైతులకు వివరించడం జరిగింది. తప్పకుండా రైతులందరూ తీసుకోవలసిన చర్యలు తీసుకున్నట్లయితే అధిక దిగుబడులు వచ్చి రైతులకు లాభాదేవులు ఉంటాయని ఏవో ప్రవీణ తెలియజేశారు. పశువులకు టీకాలు వేసి పశువుల యొక్క పెంపుడలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పశువుల ధర అధిక లాభాలను రైతులందరూ పొందవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పశుదన డైరెక్టర్ చెంబెడు గుణశేఖర్, వి ఏ ఏ అశోక్, ప్రదీపిక రైతులు పాల్గొనడం జరిగింది.

పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తుఫాన్ నేపథ్యంలో నగరపాలక సంస్థ పరిధిలోని వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ప్రజలను కోరారు. నగరంలోని 17 ప్రాంతాల్లో ఈ పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 1. పోస్టల్ కాలనీ లోని పార్వతీపురం, నగరపాలక సంస్థ పాఠశాల. 2. మంగళం తుడా క్వార్టర్స్ వద్ద గల ఎం.పి.పి స్కూల్. 3. కొత్తపల్లి, ప్రైమరీ స్కూల్.4. కోరమేనుగుంట రాజీవ్ గాంధీ స్కూల్. 5. ఆర్.ఎస్. ఇంగ్లీష్ మీడియం స్కూల్. 6. మధురానగర్ లోని ఎం.సి.యు.పి.స్కూల్,7. మధురానగర్ లోని ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్. 8. సంజయ్ గాంధీ కాలనీ లోని ఎం.యు.పి స్కూల్.9. సత్యనారాయణ పురం లోని జడ్పీ స్కూల్. 10. కెనడి నగర్ లోని డి.ఎడిక్షన్ సెంటర్. 11. ఎర్రమిట్ట లోని రత్నం, చైతన్య స్కూల్. 12. సింగాలగుంట మునిసిపల్ స్కూల్. 13. ఉప్పంగి హరిజనవాడ మునిసిపల్ స్కూల్. 14. యశోదా నగర్ లోని లిటిల్ ఎంజిల్ స్కూల్. 15. బైరాగిపట్టెడ లోని రామానాయుడు స్కూల్. 16. ఎల్.బి.నగర్ లోని కేశవరెడ్డి స్కూల్. 17. వేశాలమ్మ గుడి వీధి లోని ఇందిరా నగర్ స్కూల్. పైన తెలిపిన అన్ని కేంద్రాలకు ఇన్చార్జి అధికారులను నియమించామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడ్డా హెల్ప్ లైన్ నంబర్ 0877 2256766 ను సంప్రదించాలని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు.

చెరువులను పరిశీలిస్తున్న అధికారులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా సోమవారం ఓ మోస్తరుగా వర్షం పడింది. మంగళవారం నుంచి భారీగా పడొచ్చని వాతావరణ హెచ్చరి ంచింది. అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మండలంలోని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం, ఇన్చార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ రావు, ఎస్సై విశ్వనాథ నాయుడు, అధికారులు బలహీనపడిన గాజుల పెళ్లూరు చెరువు కట్టను అధికారులు పరిశీలించారు. ఇసుక మూటలు అడ్డు వేయడం యంత్రాలతో పని చేయించడం లాంటివి చేయించారు, వర్షా ప్రభావంతో బలహీనంగా ఉన్న మరికొన్ని చెరువులను పరిశీలిం చారు. ఎప్పటికప్పుడు నివేదికలు తయారుచేసి జిల్లా కేంద్రానికి పంపుతున్నారు. దీనిపై అధికారులు ప్రజలతో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం రాత్రికి ఎక్కువవుతుంది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేశారు, మూగజీవాలను భద్రపరుచుకోవాలన్నారు. కురుస్తున్న వర్షానికి పిల్లలను, పిల్ల కాలువలు, వాగులు వంకలు వద్దకు పంపవద్దని వారికి తెలిపారు, ముఖ్యంగా గిరిజన కాలనీలలో పెద్దలు,యుక్త వయసు కలిగిన వారు చేపలు పట్టడానికి వెళ్లవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో విద్యుత్ శాఖ ఏఈ చలపతి, ఇరిగేషన్ అధికారులు, గ్రామస్తులు టిడిపి రైతు సంఘం నాయకుడు భాస్కర్ యాదవ్, సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

- గూడూరు డీఎస్పీ రమణ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఉపేక్షించేది లేదని గూడూరు డి.ఎస్పి రమణ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గూడూరు డీఎస్పీ రమణ కుమార్ గూడూరు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల గూడూరు రెండో పట్టణంలో ఇద్దరు మైనర్ బాలుర మధ్య జరిగిన వివాదం ,దాడి ఘటన జరిగిందన్నారు.మైనర్ బాలుడు ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన మైనర్ బాలురుల పై విచారణ చేపడతామన్నారు.యువత చెడు దారులు పట్టకుండా మంచి పౌరులు గా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గూడూరు పట్టణ సీఐ లు శేఖర్ బాబు, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

అక్టోబరు 17న పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 17న పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది.ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

చిత్తూరు, తిరుపతి జిల్లా జాతీయ మత్స్యకారుల సంఘం నూతన కమిటి నియామకం

విశాలాంధ్ర - తిరుపతి : చిత్తూరు, తిరుపతి జిల్లా జాతీయ మత్స్యకారుల సంఘం నూతన కమిటి నియామకం జరిగింది. ఎపి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో రాయలసీమ తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో తిరుపతి, కపిలతీర్థం సర్కిల్, టిడిపి కార్యాలయంలో నందు తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లాల వారిగా నూతన కమిటీ నియామకం జరుగగా, కమిటీలో మహిళలకు అవకాశం కల్పించారు. రాష్ట్ర కమిటి సంయుక్త కార్యదర్శిగా ఆదిమూలం దుర్గా భవాని, కార్యనిర్వాహక సభ్యులుగా పాతగుంట భక్తవత్సలం, తిరుపతి జిల్లా కమిటి అధ్యక్షులుగా ఆదిమూలం గిరి, మహిళా అధ్యక్షురాలుగా ఎస్.లక్ష్మీదేవిలను నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తిరుపతి మాజీ శాసనసభ్యులు ఎం. సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోస అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకార్లు కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం నుండి రావలసి పథకాలను తెలుసుకొని వారికి తెలియపరిచి, సంఘ సభ్యులు రాజకీయ పార్టీలకు అతీతంగా వుండాలని తెలిపారు. ఎస్టీ జాబితాలో మత్స్యకారులను, బెస్త కులస్తులను చేర్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. మత్స్యకారులకు వున్న సమస్యలను, మీ పరిధిలో వున్న మీ సమస్యలను జిల్లా అధ్యక్షులకు తెలియపరిస్తే, ఆ సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు – గొల్ల ఏకాక్షరి, అరవింద్ – రాష్ట్ర సలహాదార్లు, బాపట్ల జిల్లా అధ్యక్షులు – రవి, రాయలసీమలోని తిరుపతి, చిత్తూరు జిల్లాలోని మత్స్యకారుల, బెస్తకులందరూ పాల్గొని పెద్దఎత్తున పాల్గొన్నారు.

మత్స్యకార గ్రామాలను సందర్శించిన ఆర్డిఓ

విశాలాంధ్ర - తడ : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఏర్పడ్డ తుఫానును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల అప్రమత్తంగా ఉన్నామని సూళ్లూరు పేట ఆర్డిఓ కిరణ్మయి పేర్కొన్నారు. మంగళవారం తడ మండల పరిధిలోని బీములవారి పాలెం పడవల రేవును సందర్శించారు. ఈ సందర్భంగా భీముల వారిపాలెం మత్స్య కార్యక్రమంలో గ్రామస్తులతో చర్చించారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు పడనున్నాయని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టామని మత్స్యకారులు ఎవరైనా వేటకు వెళ్ళుంటే వెంటనే తిరిగి రావాలని సముద్రంలో చేపల వేటకు వెళ్ళకూడదని హెచ్చరించారు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు పడనున్న నేపథ్యంలో ముందస్తు చర్యలుగా మత్స్యకార గ్రామస్తులను అప్రమత్తం చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు ముందస్తు చర్యలో భాగంగా విడిది కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని. నిర్వాసి తులకు ఆహార సదుపాయాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలి పారు. ఈమె వెంట తడ తాసిల్దార్ శరత్ బాబు ఎంపీడీవో విజయ్ కుమార్ తడ ఎస్సై కొండప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇన్‌చార్జిని కలిసిన చింతపండు వ్యాపారస్తులు

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణంలోని చింతపండు వ్యాపారస్తులు తమ సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ మంగళవారం రోజున టిడిపి యువ నాయకులు సయ్యద్ సుహేల్ భాష ఆధ్వర్యంలో టిడిపి నియోజక వర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ని కలిసి విన్నవించు కోవడం జరిగింది తమ సమస్యల వల్ల చింతపండు వ్యాపారం చేయలేకపోతు న్నామని ప్రభుత్వం చింతపండు వ్యాపార స్తులకు రాయితీలు కల్పిస్తే నష్టాల నుండి లాభాల బాటలోకి రావడం జరుగుతుందని ఈ విషయంపై నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి చొరవ చూపి మా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లాలని కోరడం జరి గింది. చింతపండు వ్యాపారం అంటే పుంగనూరుకు పుట్టినిల్లు లాంటిదన్నారు అనేకమంది మహిళలు కూలీలు ఈ వ్యాపారం వలన జీవనం కొనసాగిస్తున్నా రన్నారు అలాంటివారు ఇప్పుడు పనులు లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారన్నారు వారందరికీ ఉపాధి అవకాశాలు ఉండే విధంగ చొరవ చూపాలని కోరారు చింతపండు వ్యాపారస్తులు అందరిని ఆదుకునే విధ ంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి న్యాయం చేయడం జరుగు తుందని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో రాజంపేట తెలుగు యువత మైనార్టీ అధ్యక్షులు సద్దాం హుస్సేన్ చింతపండు వ్యాపా రులు ఎస్ జె ఎస్ చాంద్ బాషా ఎసే ్బీ అప్సర్ భాష ఎం కె బి ఇంతు ఎంటిసి బాబా ఎం కె కె.హఫీజ్ ఎస్.ఏ .బి .ఎస్ కె.వి.ష రీఫ్,జిటి.జాకీర్ మున్నా మస్తాన్ మొదలియార్ ఎస్.ఏ.బి అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమము ను గూడూరు మండల పరిధిలోని కొమ్మ నేటూరు, కందలి గ్రామాలలో నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ మాట్లాడుతూ రబీ పంటల సాగు యొక్క యాక్షన్ ప్లాన్ ను తెలియజేశారు.ఈ రబీ 2024-25 కి సంబంధించి రైతు సేవా కేంద్రాల వారీగా విత్తనాల ఆవశ్యకతను పంపించడం జరిగినది అని పేర్కోన్నారు., విత్తనాల వచ్చిన వెంటనే బయోమెట్రిక్ పద్ధతిలో రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం తో తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి , ఎక్కువ నికర ఆదాయం పెంపొందించుకోవాలని తెలియజేశారు. అలాగే ద్రవ జీవామృతాల యొక్క తయారీ విధానాన్ని , వాటి ఉపయోగాలను రైతులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పశు వైద్యుడు ప్రభాకర్, కొమ్మనేటూరు , కందలి గ్రామ నాయకులు , వ్యవసాయ సహాయకులు కె.ప్రసన్న , కస్తూరయ్య , తిరుమల , యస్. పెంచలయ్య , రైతులు పాల్గొన్నారు.

ఆబాక గ్రామంలో పొలం పిలుస్తుంది

వరిలో ఎరువుల యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని ఆబాక, సామంత మల్లం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కవిత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు తుమ్మ శారద, చిట్టేటి శివకుమార్, హిమ బిందు, హరికృష్ణ, (పశుసంవర్ధకశాఖ అధికారి), గ్రామ రైతులు హాజరైనారు. వ్యవసాయ అధికారి ఎన్. కవిత మాట్లాడుతూ ఈ గ్రామాలలో 90 శాతం మంది రైతులు బిపిటి-5204 రకము నారుమడులు పోసి ఉన్నారు. కావున ఈ రకంలో అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉన్నందున ఎరువులు యాజమాన్యం పద్ధతులు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఒక ఎకరం వరి పొలంకి మూడు బస్తాలు సూపర్ ఫాస్ఫేట్ దుక్కిలో వేసి వారం రోజుల తర్వాత నాట్లు వేసుకోవాలి, అలా వీలు కాకపోతే నాటే ముందుగా ఒక బస్తా డిఏపి, 25 కేజీ యూరి యా, 10 కేజీ పొటాషు వేసుకోవాలి, తదుపరి 10 రోజులకు ఒకసారి 20 కేజీల యూరియాను నాలుగు దఫాలుగా వేసుకోవాలన్నారు. చివరి కోటాలో 15 కేజీలు పొటాష్ ను కలిపి చల్లుకోవాలని ఈ విధంగా ఎరువుల యాజమాన్యం పాటించినట్లయితే అగ్గి తెగులును కొంతవరకు నివారించుకోవచ్చు అని వ్యవసాయ అధికారి తెలిపారు.

తుఫాన్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -ఓజిలి: తుఫాన్ కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఓజిలి తాహసిల్దార్ పద్మావతి తెలియజేశారు. సందర్భ ముగా మంగళవారం తాహసిల్దార్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె తెలియజేశారు.

సంతవేలూరు చెరువుకు మరమ్మతులు

స్పందించిన ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : వరదయ్యపాలెం మం డలం సంతవేలూరు గ్రామ పంచాయతీ చెరువు విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో మరమ్మతు లకు నోచుకొని చెరువు కుంగిన చెరువు కట్ట పట్టించుకోని ఇరిగేషన్ అధికా రులు వార్తా కథనం సోమవారం ప్రచురించడం జరిగింది. దీనిపై ఇరిగేషన్ ఏ ఈ నాగరాజు మంగళవారం చెరువును పరిశీలిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ దృష్టికి చెరువు స్థితిగ తులపై ఫోన్ ద్వారా వివరించడంతో. ఈ వర్షాలకు చెరువును బలోపే తం చేయడానికి నిధులు మంజూరు చేస్తామని చెప్పడంతో. చేరువు మరమ్మత్తులకు సుమారు 9:9 లక్షలు కలెక్టర్ ద్వార మంజూరు చేస్తామన్నారు. దీంతో గ్రామంలోని కూటమి ప్రభు త్వ నాయ కులు బాబురెడ్డి, కే.సుధాకర్ యంత్రా లతో పనులు చేపట్టు టకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభు త్వం పరిపాలనలో 2015 లో నీరు చెట్టు పథకం కింద సుమారు 25 లక్షలు తో లక్ష్మీనారాయణ రెడ్డి బాబు రెడ్డి సుధాకర్ లు చెరువు అభివృద్ధిలో భాగంగా పనులు చేశారు ఆనాటి నుంచి నేటి వరకు గత ప్రభుత్వం చెరువుల అభివృద్ధికి స్పందించక పోవ డంతో చెరువు కట్ట బలహీన పడిందని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు వివరించారు.

ప్రణాళికల ప్రకారమే అభివృద్ధి సాధ్యం: ఎంపీడిఓ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పక్కా ప్రణాళికలు తయారు చేయడం ద్వారానే పంచాయితీలను అభివృద్ధి చేసుకోవచ్చని ఎంపీడీవో త్రివిక్రమ్ రావు తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో మంగళవారం ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు రెండు రోజులు శిక్షణ తరగతుల్లో భాగంగా పంచాయతీ అభివృద్ధి పై అవగా హన శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీల నిర్వహణలో ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు, కారు దర్శులు పరస్పర అవగాహనతో పని చేస్తూ పంచాయితీ గ్రామాభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. మొదటిరోజు పారిశుద్ధ్యం, గ్రామపంచాయతీలో వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్ల పాత్ర పంచాయతి రాజ్ చట్టం సెక్షన్ పై అవగాహన కల్పించారు, పంచాయతీరాజ్ అభివృద్ధిలో భాగంగా పంచాయితీలకు ప్రభుత్వ అందించే ఆర్థిక వ్యవహారాలు పంచాయతీల పరిధిలో నియమనిబంధనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఎలా గ్రామాభివృద్ధికి దోహదపడతాయో శిక్షణలో వెల్లడించారు. గ్రామాలలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో పంచాయతీలో ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, ఉప సర్పంచ్ కె ఎమ్ రాజా వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

పెద్దకన్నలి చెరువు పరిశీలన

విశాలాంధ్ర - తొట్టంబేడు: ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తొట్టం బేడు మండల పరిధిలో వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్త చర్యగా పెద్దకన్నలి చెరువును ఎంపీడీవో సురేంద్రనాథ్ అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. చెరువు కట్ట పరిస్థితి నీటి పారుదలశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెద్దకన్నలి చెరువు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సురేంద్రనాథ్ ఈ సందర్భంగా స్థానికులకు సూచించారు. అనంతరం బసవయ్యపాళెం గ్రామ సచివాలయంలో అధికారులతో తుఫానుపై సమీక్షించారు. తుఫాను తగ్గే వరకు అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. వర్షం కారణంగా ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే ప్రజలు తమ దృష్టికి తీసుకు రావాలని సురేంద్రనాథ్ విజ్ఞప్తి చేశారు. ఈయన వెంట ఈవో పీఆర్డీ తరుణాక్షరెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినం పురస్కరించుకుని పుంగనూరు ఎపిజే అబ్దుల్ కలాం ట్రస్ట్ తరపున ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రేడ్ పండ్లు పంపిణి కార్యక్రమం ను అధ్యక్షులు డా. అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ అక్టోబరు 15 జయంతి, భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగారు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించారు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందారు.భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ లో ఏరోస్పేస్ ఇంజనీర్‌గా పనిచే శారు. భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరుగాంచాడు. కలామ్ ముఖ్యంగా బాలి స్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశారు. 1998లో భారతదేశ పోఖ్రాన్- అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత, సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించారు. 2002 రాష్ట్రపతి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతన్ని అభ్యర్థిగా ప్రతిపాదించగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలి పింది. ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై గెలిచారు. కలామ్ తన పుస్తకం ఇండియా 2020 లో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించారు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్‌లుక్ మ్యాగజైన్ నిర్వహిం చిన దిగ్రేటెస్ట్ ఇండియన్ పోల్‌లో అతను రెండవ స్థానంలో ఎంపికయ్యారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ షిల్లాంగ్‌లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు, కలామ్ కుప్పకూలిపోయారు.తనకు గల అపారమైన జ్ఞానాన్ని ఎక్కువ మంది విద్యార్థుల తో పంచుకోవడానికి చివరి సెకను వరకు కృషి చేసిన కలామ్ అమరజీవి.జోహార్...జోహార్....జోహార్...అబ్దుల్ కలాం జీ..అమర్ రహే.. పుంగనూరు లో పలు సేవ కార్యక్రమాలు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నమన్నారు. కార్యక్రమం లో అబ్దుల్ కలాం ట్రస్ట్ సభ్యులు, అధినేత మురళి,బి నరసింహులు,రిటైర్డ్ డీస్పీ సుకుమార్ బాబు, టీపీస్ నాగరాజా, భద్ర య్య, పెద్ద మఠం బాబు, అమర నారాయణ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. 'పల్లె పండుగ' వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండలం బీవీపురం గిరిజన కాలనీ, ఎగువ హరిజనవాడలో రూ.10లక్షలతో నిర్మించనున్న మూడు సిమెంటు రోడ్డు పనులు ప్రారంభించారు. అనంతరం వేడాం పంచాయతీ పరిధిలో పెద్ద మిట్టకండ్రిగ, చిన్నమిట్టకండ్రిగ, బీసీ కాలనీ, వేడాం హరిజనవాడలో రూ.10లక్షలతో నిర్మించనున్న నాలుగు సిమెంటు రోడ్డు పనులు. అబ్బాబట్లపల్లె వద్ద రూ.5లక్షలతో నిర్మించనున్న ఒక సిమెంటు రోడ్డు పని... సుబ్బానాయుడుకండ్రిగ పంచాయతీ పరిధిలో రూ.10లక్షలతో నిర్మించనున్న రెండు సిమెంటు రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలు బాగున్నపుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ హయాంలో గ్రామీణ ప్రాంతాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్నారు. వారు స్థానిక సంస్థలు నిధులు కూడా ఇతర పథకాలకు మళ్లించారన్నారు. ఈ కారణంగా పల్లెలు అభివృద్ధికి దూరమయ్యాయని ఆయన బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. అయితే తమ ప్రభుత్వం మాత్రం భారత జాతిపిత మహాత్మాగాంధీ కలలు నెరవేర్చడానికి కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మించడం వలన ప్రజలకు రవాణా సౌకర్యం బాగా ఉంటుందన్నారు. రోడ్లతో పాటు తాగునీరు, విద్యుత్, పక్కా గృహాలు వంటి వసతులపై తాము దృష్టి సారిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డీవో బానుప్రకాశ్ రెడ్డి, ఎంపీడీవో రఫిక్ ఖాన్, టీడీపీ నేతలు తాటిపర్తి ఈశ్వరరెడ్డి, చెలికం పాపిరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు, తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, కామేష్ యాదవ్, దొరైరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పరిపాలనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-చౌడేపల్లి :పంచాయతీల పరిపాలన అభివృద్ధిపై స్థానిక మండల పరిపాలన భవనంలో ఉప సర్పంచులు వార్డు సభ్యులు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ ఆర్డి కృష్ణవేణి ప్రసంగిస్తూ అందరం బాధ్యతాయుతంగా పనిచేసే పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించా లన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి అవసరమైన పనులను గుర్తించాలన్నారు. ప్రజా సమస్యలు పల్లె అభివృద్ధిపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు ముఖ్యంగా మంచినీటి సరఫరాపారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు. పంచాయతీలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలములోని ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం

విశాలాంధ్ర-చౌడేపల్లి : చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయితీ మేకలచిన్నేపల్లి కి చెందిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన వెలుగు చూసింది కుటుంబ సభ్యుడు కొండూరు తిరుమలరాజు కథనం మేరకు మేకలచిన్నేపల్లి కి చెందిన కొండూరు వెంకటరాజు(73) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు ఈ క్రమంలో ఆగస్టు 28న చౌడేపల్లికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు మరల ఆగస్టు 30న తాను ఢిల్లీలో ఉన్నానంటూ వేరొకరి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడని వెంటనే ఇంటికి వస్తున్నానని తెలిపాడని అతని కుమారుడు తిరుమల రాజు తెలిపారు అయితే తాము ఢిల్లీ నుంచి మదనపల్లి తిరుపతి రేణిగుంట పాకాల హైదరాబాదు తదితర రైల్వే స్టేషన్లలో చూసినప్పటికీ తన తండ్రి కనిపించలేదు అన్నాడు అంతేకాకుండా బంధువులు స్నేహితులు తెలిసిన చోట్ల వీడికిన ఫలితం లేకపోయింది అన్నారు చేసేదిలేక స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తిరుమల రాజు తెలిపాడు ఎవరికైనా తన తండ్రి ఆచూకీ తెలిస్తే 7483007414 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని వారికి తగిన పారితోషికం ఇస్తామని వారు తెలిపారు.

చెత్త నుండి సంపద తయారీ పై అవగాహన: ఎంపీపీ

విశాలాంధ్ర- పెద్దపంజాణి :మండలంలోని గ్రామ పంచాయతీ నిర్వహణ, త్రాగునీటి సరఫరా, మంచినీటి నాణ్యత పరీక్షలు, వీధి దీపాల నిర్వహణ,చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు గ్రామపంచాయతీ కార్యక్రమాలకు సంబంధించి, మంగళవారం పెద్దపంజాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం ప్రారంభించినట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు. గ్రామపంచాయతీ ఉప సర్పంచ్లు మరియు పంచాయతీకి ఇద్దరు చొప్పున వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దపంజాణి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఒడ్డప్ప కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామపంచాయతీ నిర్వహణలో వార్డు సభ్యులు ఉపసర్పంచ్ ల పాత్ర కీలకమైందని, పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పని చేయాలని ఆయన అన్నారు. ఎంపీడీవో బాలాజీ, శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు లత, రెడ్డి ప్రకాష్, హరిబాబులు ప్రజా ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారు. గ్రామపంచాయతీ పరిపాలనా కార్యక్రమాలు, పారిశుధ్య నిర్వహణా కార్యక్రమాలు, ఇతర అంశాలకు సంబంధించి బుధవారం రోజు కూడా శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని గ్రామదేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి యార్, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో పిజి కోర్సులకు స్పాట్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎం.ఏ., ఎం. కామ్.,ఎం.యస్సీ., కోర్సుల్లో ఖాళీగా వున్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు గడువు తేదీలు పొడిగిస్తున్నట్లు ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉన్నత విద్యామండలి ఆదేశాల ప్రకారం ఎస్వీయూలోని,డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్ల కార్యాలయంలో 14 నుండి 21 తేదీల్లో ఎక్కడా సీటు పొందని, పి.జి. సెట్ 2024లో ర్యాంకు పొందిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరై సీటు పొందవచ్చని కోరారు.

ఓజిలిలో వర్షం

విశాలాంధ్ర -ఓజిలి: మండలంలో మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. చలిగాలులు తో కూడిన వర్షం కురుస్తుండడంతో వీధులు బురదమయంగా మారాయి, మూడు రోజుల నుండి వర్షం కురుస్తున్నప్పటికీ గుంటల్లో, చెరువుల్లో నీరు రాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సవక , జామాయిలు పొలాల్లో వేసుకునే రైతులు ట్యాంకర్లతో నీరు సరఫరా చేసుకుంటున్నారు.

వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు : కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ జాయింట్ సెక్రెటరీ అత్తి మంజరి గోపాల్ పుట్టినరోజు సందర్భంగా గూడూరు పట్టణంలోని ఓం సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం నందు కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు , కుటుంబ సభ్యుల నడుమ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలగా అత్తి మంజరి గోపాల్, భార్య మల్లేశ్వరి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవరచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు,సెక్రటరీ పెరిమిటి చెంచయ్య, పర్యతాల రమేష్,కృప సేవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సురేంద్రబాబు, ఎస్. కె రఫీ ఓం సాయిరాం చారిటీస్ నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నేడు పాఠశాలలకు సెలవు

విశాలాంధ్ర-తిరుపతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో కలెక్టరు డాక్టర్ వేంకటేశ్వర్ ఆదేశాల మేరకు బుధవారం అన్ని యాజమాన్య పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కలెక్టరు ఉత్తర్వులు గమనించి అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని డాక్టర్ శేఖర్ హెచ్చరించారు.

రైతులకు వ్యవసాయ శాఖ సూచనలు

విశాలాంధ్ర - వి.కోట: తుఫాను కారణంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల వరి, రాగి పండిస్తున్న రైతులు నష్టపోకుండా ఉండేందుకు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులకు సలహాలు సూచనలు అందించారు. మండలంలో వరి పంట పిలకలు పెట్టే దశ,గింజ పాలు పోసుకొనే దశ, గింజ గట్టి పడే దశలలో వున్నాయని పొలాలలో వర్షపు నీరు ఎక్కువగా నిల్వ వుండకుండా కాలువల ద్వారా ఎక్కువ నీటిని బయటకు వదిలేసేలా చేయాలని రైతులకు సూచించారు. అలాగే ప్రస్తుతం వర్షానికి పంట వాలి పడిపోయినట్లయితే లేపి కట్టలు గా కట్టాలన్నారు. వరి పంట కోసి పనలు చేసులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి కుప్పలు పోసి పంటను వర్షం నుండి తడవకుండా చూసుకోవాలన్నారు.తడిసిన పనలలో మొలకలు రాకుండ 5% ఉప్పు ద్రావణం పిచికారి చేసుకోవాలన్నారు. అదే విధముగా రాగి పంట ప్రస్తుతం గింజ గట్టిపడే దశలో ఉన్నదని వర్షానికి రాగి పంట వాలి పడిపోయినట్లయితే లేపి కట్టలు గా కట్టాలని వ్యవసాయాధికారి ఎం. బి. రాజ్యలక్ష్మి తెలిపారు.

ఎస్వీయూలో ఎం.టెక్,ఎం. ఫార్మసీ - బి. ఫార్మసీ కోర్సుల్లో

ప్రత్యేక ఫీజు సీట్లకు అడ్మిషన్లు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ ఎం.టెక్ .కోర్సు (కెమికల్, సివిల్, కంప్యూటర్,ఎలక్ట్రికల్ , కమ్యూనికేషన్స్, మెకానికల్ ఇంజనీరింగ్), యస్వీయూ ఫార్మసీ కళాశాలలోఎం. ఫార్మసీ, బి. ఫార్మసీ కోర్సులలో ప్రత్యేక ఫీజు చెల్లింపు సీట్లలో, చేరదలచిన విద్యార్థులు 21-10-2024 వరకు ఆప్లై చేసుకోవచ్చని, అప్లై చేసుకున్న అభ్యర్థులకు అడ్మిషన్ తేదీ ఫోన్ లో సమాచారం అందిస్తామని శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య యం. భూపతినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేటగిరి కింద ఎం.టెక్. లో చేరడానికి గేట్ -2024 మొదటి ప్రాధాన్యత, ఏ.పి. పి.జి ఈసెట్ -2024 రెండవ ప్రాధాన్యత, కేవలం బి.టెక్ వారికి చివరి ప్రాధాన్యత అడ్మిషన్లలో ఇవ్వబడుతుందని వారు చెప్పారు. అలాగే ఎం. ఫార్మసీ కోర్సులో చేరడానికి జీ ప్యాట్ 2024 వారికి మొదటి ప్రాధాన్యత, ఏ.పి. పి.జి.ఈసెట్ -2024 రాసిన వారికి రెండవ ప్రాధాన్యత, కేవలం బి. ఫార్మసీ ఉన్నవారికి చివరి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అదే విధంగా బి. ఫార్మసీలో చేరడానికి ఇ.ఏ.పి. సెట్ -2024 రాసిన వారికి మొదటి ప్రాధాన్యత, కేవలం ఇంటర్మీడియట్ (యం.పి.సి, బై.పి.సి) చదివిన వారికి చివరి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.ఎం.టెక్. కోర్సుకు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 1,42,980 రూపాయిలు ,ఎం. ఫార్మసీ కోర్సుకు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 1,53,940 రూపాయిలు, బి. ఫార్మసీ కోర్సుకు ప్రత్యేక ఫీజు సంవత్సరానికి 81,000 రూపాయిలు చెల్లించవలసి ఉంటుందని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు www.svuniversity.edu.in/ వెబ్సైట్ చూడవచ్చని తెలియజేశారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ డి.ఓ.ఏ చేపడుతుందని తెలిపారు.

ఉప సర్పంచ్‌లకు వార్డు సభ్యులకు శిక్షణ

విశాలాంధ్ర-కార్వేటినగరం :మండలం లోని ఉప సర్పంచ్లకు వార్డు సభ్యులకు మంగళవారం ఎంపీడీవో చంద్రమౌళి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయితీ అభివృద్ధి, గ్రామాలలో పారిశుధ్యం మెరుగు పరచడం, మౌలిక వసతులు కల్పించడం పై శిక్షణ ఇచ్చారు. ప్రతి పంచాయతీ పరిసరాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిఏపిఆర్డి జి.నాగరత్నమ్మ అన్నారు. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న వేళ నీళ్లు నిల్వ లేకుండా చూడాలని తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపి,జయప్రకాష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వర్షాలపై ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-పుంగనూరు: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మున్సిపల్ సచివాలయ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి మంగళవారం రోజున కార్యాలయం నందు మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న లోతట్టు ప్రాంతాల నుండి ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వర్షా ప్రభావం వల్ల పెనుగాలులు వచ్చే అవకాశం ఉన్నందున పట్టణ పరిధిలో ఉన్న బ్యానర్లు కటౌట్‌లన్ని తొలగించాలని సూచించారు .ఎప్పటికప్పుడు ప్రజలు తమ సమస్యలు చెప్పుకునే విధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: భారత దేశ ప్రగతి ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని మన మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం చివరి శ్వాస విడిచే వరకు దేశం కోసం పనిచేశారని మాజీ షార్ డైరెక్టర్ నారాయణ గుర్తు చేసుకున్నారు. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి సమర్పించారు , ముందుగా నారాయణ తో పాటు పలువురు ప్రముఖులు ,విద్యావేత్తలు ,విద్యార్థులు,ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం విగ్రహం ముందు పుష్పాలు వేసి అబ్దుల్ కలాం అమర హై అంటూ నినాదాలు చేశారు, ఈ సందర్భముగా మాజీ షార్ డైరెక్టర్ నారాయణ మాట్లాడుతూ అబ్దుల్ కలాంతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తు చేశారు. మిసైల్ మాన్‌గా ఆయన దేశానికి చేసిన మేలు గురించి తెలియజేసారు. సంఘసేవకుడు ఉస్మాన్ బాషా అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ .శ్రీనివాసులు రెడ్డి, వీరయ్య, ఐతా శ్రీధర్ ,తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి ,హరినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భార్య బిడ్డ ఆచూకీ తెలపండి: బాధితుడు వేడుకోలు

విశాలాంధ్ర -చిత్తూరు : తన భార్య, బిడ్డను కిడ్నాప్ చేసిన రైల్వే పోలీస్ కానిస్టేబుల్ పై ఫిర్యాదు చేసి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకూ చర్యలు చేపట్టలేదని పెనుమూరు మండలం పాపిరెడ్డిపల్లె మాదిగపల్లెకు చెందిన వర్ధముని కుమారుడు పట్టాభి మీడియాను ఆశ్రయించారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మురకంబట్టు పెద్ద కొత్తూరు కు చెందిన అశోక్ కుమార్తె రోజాను తాను పెళ్లి చేసుకోవడం జరిగిందని, తమకు ఒక బిడ్డ కూడ ఉన్నారని తెలిపారు.తాము జీవనోపాధి కొరకు బెంగుళూరు లో కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నామని తెలిపారు. చిత్తూరు రైల్వే స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ జ్ఞానశేఖర్ తన భార్యతో తరచు ఫోన్‌లో మాట్లాడుతున్న విషయం తెలిసి తాను మందలించడం జరిగిందన్నారు. ఆ తరువాత తన భార్య బిడ్డ కనిపించకపోవడంతో అనుమానం వచ్చి కానిస్టేబుల్ జ్ఞాన శేఖర్‌ని ప్రశ్నించడంతో మీ వల్ల అయింది చేసుకోండని,మీ భార్యను పంపించే ప్రసక్తే లేదని తమపై దౌర్జన్యం చేయబోయాడని వాపోయారు. తమపై కక్ష పెంచుకొని నా భార్య బిడ్డను కిడ్నాప్ చేశాడని ఆవేదన చెందారు. ఈ విషయంపై చిత్తూరు తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే ఇప్పటివరకు కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్ పై చర్యలు తీసుకోలేదని వాపోయారు. తన భార్య, బిడ్డకు జ్ఞానేశ్వర్ నుంచి ప్రాణహాని ఉందని.. వెంటనే పోలీసులు తమకు న్యాయం చేయాలని తమ కుటుంబ సభ్యులతో కలిసి పట్టాభి మీడియాను వేడుకున్నారు.

తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తాసిల్దార్

విశాలాంధ్ర- ఏర్పేడు: తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏర్పేడు తాసిల్దార్ భార్గవి . మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు చెట్ల కిందకు విద్యుత్ స్తంభాల కిందకు వెళ్ళొద్దన్నారు. వీలైనంత వరకు బయట వెళ్ళొద్దని చెప్పారు.ప్రజలకు ఏ అవసరం వచ్చినా స్థానిక వీఆర్వోలకు పంచాయతీ సిబ్బందికి తెలపాలన్నారు.

సమస్యలకు నిలయంగా పెద్ద కన్నలి బీసీ కాలనీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెద్దకన్నలి పంచాయతీలోని బీసీ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. గతంలో బీసీ కాలనీకి సీసీ రోడ్డు మంజూరైంది. అప్పటి కాంట్రాక్టర్ సుమారు ఒక కిలోమీటరు దూరం ఉన్న సీసీ రోడ్డు అటువైపు ఇటువైపు వేసి మధ్యలో సగభాగం వదిలేశారు. గ్రామ పంచాయతీలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉండటంతో నిత్యం భారీ వాహనాలు వస్తూ పోతుం టాయి. రైతులు పొలం పనులు చేసుకునేందుకు ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. చినుకు పడితే మట్టి రోడ్డు చిత్తడి చిత్తడి గా మారి వాహనదారులు గ్రామానికి వెళ్లాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. మట్టిరోడ్డు గుంతల్లో పడి పలువురు గాయాల పాలవుతున్నారు. గ్రామానికి సమీపంలోనే ఆరు రోడ్లతో జాతీయ రహదారిని నిర్మించారు. జాతీయ రహదారి చేరుకోవాలంటే ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, కూలి పనులకు వెళ్లే కార్మికులు, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పెద్ద కన్నలి పంచాయతీలోని బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, హరిజనవాడ, గ్రామంలోనూ మురికి కాలువలు పూర్తిగా లేవు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయక పోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ఇటీవల విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని బల్బులు వెలగడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. 'పల్లె పండగ, వారోత్సవాలలోనైనా గ్రామంలో సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించా ల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

ఎస్వియు డిగ్రీ పరీక్షా ఫలితాలలోఎంవీర్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - గంగవరం : గంగవరం మండలం సాయినగర్‌లో గల ఎం.వి.ఆర్ డిగ్రీకళాశాల విద్యార్థులు,శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చూపినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం.వి.ఆర్ రెడ్డి తెలిపారు. బిబిఎ గ్రూప్ నందు కె.హారిక-9.52, ఇ.మధురవాణి - 9.20, ఎస్.హర్షిత - 90.17, ఎ.అజయ్ కుమార్-9-11,బికాం గ్రూప్ నందు బి.రోహిణి - 9.34, డి.రాజేష్ - 9.01, ఎస్.ముష్కాన్ భాను 9.00,బిఎస్సి గ్రూప్ నందు వై.పావని-9.20, ఎం.అర్చన -9.10,పి.హాసిని - 9.06 పాయింట్లు సాధించారన్నారు.అదేవిధంగా 97శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ లక్ష్మీ సుధ అభినందించారు. ఈ విజయానికి కారణమైన ఆధ్యాపక బృందాన్ని అభినందించారు.

రోటరీ క్లబ్‌ను సందర్శించిన డిస్టిక్ గవర్నర్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి రోటరీ క్లబ్‌ను ప్రెసిడెంట్ శైలజ, సెక్రటరీ సిద్దులు ప్రసాద్ ఆధ్వర్యంలో రోటరీ డిస్టిక్ గవర్నర్ సతీష్ మాధవన్ అధికారికంగా మంగళవారం సందర్శించారు. సెప్టెంబర్ నెలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన బాల బాలికల యువత కార్యకలాపాల పోటీలలో విజేతలైన వారికి మెరిట్ సర్టిఫికెట్లు మేమంటోలు, బహుమతులు, భరద్వాజ వృద్ధాశ్రమం వారికి రోటరీ క్లబ్ శ్రీకాళహస్తి తరపున ఒక వీల్ చైర్, ఒక నెబులైజర్ డిస్టిక్ గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు. డిప్యూటీ ఊరందూరు హైస్కూల్లో పనిచేయుచున్న కె.సురేష్‌కి రోటరీ ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డు రోటరీ క్లబ్ శ్రీకాళహస్తి తరపున డిస్టిక్ట్ గవర్నర్ చేతుల మీదుగా ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ మాధవన్ మాట్లాడుతూ రాబోవు కాలంలో రోటరీ క్లబ్ ఎలాంటి సేవా కార్యక్రమాలు చేయాలి అనే వాటిపై మంచి సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ రోటరీ క్లబ్ శ్రీకాళహస్తి వారు గతంలో చేసిన వివిధ సేవా కార్యక్రమాల గుర్తించి రోటరీ క్లబ్ కు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రెటరీ డిస్టిక్ట్ సెక్రెటరీ, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ విస్తరణాధికారిగా తరుణాక్ష రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు పంచాయతీ రాజ్ విస్తరణ అధికారిగా తరుణాక్ష రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చంద్రశేఖర్ సమక్షంలో ఈవోఅండ్ఆర్డిగా తరుణాక్ష రెడ్డి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. గత కొంతకాలంగా సత్యవేడు పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న మునిరవికుమార్ ఈవోఅండ్ ఆర్డిగా ఇన్చార్జి బాధ్యతలను నిర్వర్తించారు. ఈ నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగంగా తొట్టంబేడు ఈవోఅండ్ఆర్డిగా పనిచేసిన తరునాక్ష రెడ్డి ఇక్కడికి వచ్చారు. ఈ క్రమంలో పంచాయతీరాజ్ విస్తరణ అధికారిగా తరునాక్ష రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

నేడు హ్యుందాయ్ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : హ్యుందాయ్ మోటర్ ఇండియా (కంపెనీ) తమ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ను 2024 అక్టోబర్ 15, మంగళవారం ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ పిఆర్ ఓ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ అక్టోబర్ 14 సోమవారం ఉంటుంది. బిడ్/ఆఫర్ ముగింపు తేదీ 2024 అక్టోబర్ 17 తేదీ. క్రిసిల్ నివేదిక ప్రకారం సీవై 2023లో ప్యాసింజర్ వాహనాల అమ్మకాలపరంగా ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఓఈఎంగా ఉన్న హ్యుందాయ్ మోటర్ గ్రూప్‌లో హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ భాగంగా ఉందన్నారు. దీనికి కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ లిమిటెడ్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ఎస్‌బీసీ సెక్యూరిటీస్ అండ్ క్యాపిటల్ మార్కెట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు ఈ ఆఫర్‌కు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి అని తెలిపారు. మరింత సమాచారం కోసం హ్యుందాయ్ .కో. ఇన్ లో లాగిన్ అవ్వాలని కోరారు.

కెఈసిలో ఘనంగా ఎపిజె అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో ఎన్ ఎస్ ఎస్ విభాగం అధ్వర్యం తో 'భారతదేశక్షిపణి పితామహుడు, భారత రత్న డా ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి' నిఅక్టోబర్ 15 న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకరబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. కళాశాల వైస్ -ప్రిన్సిపాల్ డా . భాస్కరన్ విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ' మీరు మీ భవిష్యత్తును మార్చలేరు, కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు. కాబ ఈ కార్య క్రమములో ఈసిఈ విభాగాధిపతి డా .కోదండరామయ్య , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్కోఆర్డినేటర్స్, మాధవన్, గంగాధరన్, విభాగాధిపతులు ,అధ్యాపకులు , పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ వాలింటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై డీటీని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పేద వర్గాలకు ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యం అందించి ఆకలి తీర్చే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేయాలి అందుకు భిన్నంగా ప్రభుత్వ అధికారి సివిల్ సప్లై డిటి పుత్తూరు తాసిల్దార్ కార్యాలయంలో కొంతకాలంగా పనిచేస్తూ సివిల్ సప్లై డిటి ఆయన ఇస్తాసారంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసి అవినీతికి పాల్పడడం జరిగింది పుత్తూరు మార్కెట్ యాడ్ నందు ప్రభుత్వం రేషన్ బియ్యం గోడెన్ ఉంది ఇక్కడ నుండి నారాయణవనం వడమాల పేట పుత్తూరు అర్బన్. మండలం లోని పేద వర్గాలకు ప్రభుత్వ రేషన్ బియ్యం సరఫరా చేయాలి ఆ రేషన్ బియ్యాన్ని అక్రమ మార్గంలోని దర్జాగా అమ్మేశారు సుమారు దీని యొక్క విలువ రెండు కోట్ల ఐదు లక్ష రూపాయలు 2 కోట్ల 5 లక్షల రూపాయలు ఆయన దొంగాట ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పై అధికారి విచారణా నేపథ్యంలోనే సివిల్ సప్లై డిటి విష్ణును సూళ్లూరుపేటకు బదిలీ చేసి శ్రీ కాళహస్తి సి ఎస్ డి టి రమేష్ బాబును నియమించారు ఇది తెలిసిన పలు ప్రజా సంఘ నాయకులతో విశాలాంధ్ర విలేఖరి మాట్లాడగా ప్రజాసంఘాలు నాయకులు జిల్లా కలెక్టర్ జోక్ ఏం చేసుకొని సివిల్ సప్లై డిటి ని వెంటనే అరెస్ట్ చేయాలని అలా కాని పక్షంలో ఆలస్యమైన నిర్లక్ష్యంగా వ్యవహరించిన పుత్తూరు తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని విలేకరులతో వారు హెచ్చరించారు భవిష్యత్తులో ఎక్కడ కూడా ఇలాంటి తప్పుడు పద్ధతుల్లో అక్రమ రవాణా ద్వారా పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని అమ్మి వేస్తే అందుకు తగిన అధికారిని ఉద్యోగం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు పురస్కరించుకుని ప్రపంచ విద్యార్థుల దినోత్సవం మంగళవారం శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరి వద్ద గల స్కిమ్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ మిద్దెల హరి, ప్రిన్సిపాల్ గీతా దేవి, డైరెక్టర్ శ్రీ కుమార్, బోధన, బోధనేతన సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి , మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారతరత్న అయిన డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థుల సాధికారతను పెంపొందిచడానికి ఎంతో కృషి చేశారన్నారు. తన చివరి దశలో కూడా షిల్లాంగ్‌లో బోధన చేస్తూ మరణించారన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని భారత దేశంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం జరపడం ఆనందకరమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాస పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. జాతీయ గీతంతో కార్యక్రమానికి ముగింపు పలికారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు : తహశీల్దార్

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : మండలంలో ప్రభుత్వ భూములును ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ రాజశేఖర్ హెచ్చరించారు.అధికారులు తుఫాను ప్రభావం పై దృష్టి పెట్టి పనిచేస్తున్న నేపథ్యంలో దీన్ని ఆసరాగా చేసుకుని ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాజశేఖర్ హెచ్చరించారు.

నేడు పల్లె పండగలో పాల్గొననున్న ఎమ్మెల్యే బొజ్జల

విశాలాంధ్ర- ఏర్పేడు: ఏర్పేడు మండలంలో బుధవారం చేపట్టనున్న పల్లె పండుగ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొననున్నారు. ఉదయం 9:30 గంటలకు ముసలిపేడు గ్రామం నందు పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయనున్నారు. అదేవిధంగా సరస్వతి కంద్రిగ గ్రామంలో 10 గంటలకు మాధవ మాల గ్రామంలో పదిన్నర గంటలకు ఇసుకతాగేలి గ్రామం నందు 11 గంటలకు జరిగే పల్లె పండుగ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని మొదటి ఘాట్ రోడ్‌లో ప్రమాదం జరిగింది ఒకటవ మలుపు వద్ద టెంపో అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో టెంపోలోని డ్రైవర్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మరో నలుగురు భక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని గాయపడిన వారిని చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రి తరలించారు.

ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ విడుదల

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : ఇసుజు మోటార్స్ ఇండియా ఏఐఎస్ -125 టైప్ సి ఆంబులెన్స్ నిర్దేశనలతో పూర్తిగా-నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ ని మార్కెట్లోకి విడుదల చేసినట్లు ఆ సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ తోరు కిషిమటొ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల ఆ రహదారులకు అనుగుణంగా తమ కొత్త అంబులెన్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో సరికొత్త పరిజ్ఞానంతో కూడిన పరికరాలతో పాటు రోగికి అవసరమైన సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. దీనిని రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారము కొరకు వినియోగదారుడు 1800 4199 188 (టోల్ ఫ్రీ) ను సంప్రదించాలని కోరారు.

టొయోటా కిర్లోస్కర్ ఫెస్టివల్ లిమిటెడ్ పరిచయం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ :టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , "2022లో విడుదల చేసినప్పటి నుండి , అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం నిబద్ధత చిహ్నంగా ఉంది. టిజిఎ ప్యాకేజీని కలిగి ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో మా కస్టమర్‌లకు మరింత వ్యక్తిగతీకరించిన ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము అన్నారు. ఈ ప్రత్యేక ఆవిష్కరణలో భాగంగా, 31 అక్టోబర్ 2024 వరకు భారతదేశంలోని డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్‌ల కోసం రూ. 50,817 విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోంది. దీనిని సద్దినం చేసుకోవాలని కోరారు.

మా భూమిలోకి అన్యాయం ప్రవేశించి

పంట నష్టం చేశారు

రక్షణ కల్పించాలని వృద్ధుడు ఆవేదన

విశాలాంధ్ర-పలమనేరు: తన వ్యవసాయ భూములోకి అన్యాయంగా ప్రవేశించి పంటను ధ్వంసం చేశారని అడిగితే కొట్టి, చంపేస్తామని బెదిరిస్తున్నారని తనకు రక్షణ కల్పించాలని పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి గ్రామానికి చెందిన టి. మొగులప్ప అనే బాధితుడు మంగళవారం తన ఆవేదనను మీడియాకు వివరించాడు. ఆయన తెలిపిన వివరాల మేరకు బేలుపల్లి గ్రామం వద్ద సర్వేనెంబర్ 1050 /1 లో 1. 50 సెంట్లు ,1050/3లో 0.30 సెంట్లు భూమి పూర్వీకుల నుండి వారసత్వంగా వస్తున్నదని తెలిపాడు. ఇప్పటివరకు సదరు భూమిని తామే సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని వివరించాడు. తమ భూమిని అన్యాయంగా కాజేయాలనే దురుద్దేశంతో అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు, మొగిలమ్మ, భూదేవి , శాంతమ్మ, పార్వతి, ప్రకాష్ ను కలిసి కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భూమిలో ఉన్న జొన్నలు పంటను సైతం శ్రీనివాసులు వగైరాలు అన్యాయంగా చొరబడి కోసేవేశారని కంటతడి పెట్టాడు. తన భూమిలో ఉన్న పంటను ఎందుకు కోస్తున్నారని అడిగినందుకు పై తెలిపిన ఐదు మంది నా కుటుంబం పై దౌర్జన్యం చేసి కొట్టారని ఆరోపించాడు. ఈ విషయంపై బైరెడ్డిపల్లి మండలం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా విచారించకుండా ఇరువు వర్గాలపై కేసు నమోదు చేసి అన్యాయం చేశారన్నారు.భూమికి సంబంధించిన అన్ని రికార్డులు తనపైనే ఆన్లైన్లో వస్తున్నాయని , వారికి ఎటువంటి రికార్డులు లేకపోయినా తన భూమిపై కన్నుబడి,తనకు ఎవరూ లేరని తెలుసుకొని కాజేయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపాడు. తనకు న్యాయం జరగాలని సర్కిల్ ఇన్స్పెక్టర్, డిఎస్పీకి ఫిర్యాదు చేస్తానన్నారు. అధికారులు స్పందించి తనకు జరిగిన అన్యాయాన్ని పరిశీలించి రికార్డులు ప్రకారంగా తనకు న్యాయం చేయాలని, తనపై దౌర్జన్యం చేసి, మా ఆడబిడ్డలను కొట్టి గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు

పల్లె పండుగ వారోత్సవాలలో ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కుప్పం: పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా కుప్పం నియోజక వర్గం పి.బి.వాడ లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రజా అవసరాలు ప్రజా శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన కొనసాగిస్తోందని అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం అని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేందుకు సిఎం నిరంతరం కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్టీసీ వైస్ చేర్మెన్ పి ఎస్ మునిరత్నం, కూటమి ప్రభుత్వ నేతలు సురేష్ బాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దిష్ట అభ్యాస వైకల్యాలపై అవగాహన

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : నారాయణవనం ఎంపిపిఎస్ మెయిన్ స్కూల్ ఆవరణలో ఉన్న భవిత సెంటర్ విద్యార్థులకు సంబంధించి నిర్దిష్ట అభ్యాస వైకల్యాలు పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజుగారు హాజరయ్యి ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ చదువుల వెనకబడిన విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వారిలో అభ్యసన లో ఐదు రకాలకు సంబంధించి లోపాలు ఉంటాయని, ఆ వైఫల్యాలను ప్రత్యేక శిక్షణ ద్వారా సరిదిద్దవచ్చని మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రాజు విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ విద్యార్థులు మరియు ఎంపీపీ ఎస్ నారాయణవనం మెయిన్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు ఎంపీపీ ఎస్ నారాయణవనం మెయిన్ స్కూల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రోసి మందడి గారు,మరియుభవిత సెంటర్ ఉపాధ్యాయులు, పి విజయన్ మరియు బి భరత్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, మయూరి శ్యామ్ యాదవ్ అధ్వర్యంలో అబ్దుల్ కలాం 93 వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం భారతదేశానికి గొప్ప శాస్త్రవేత్త, ఇంజనీర్ మరియు 11వ రాష్ట్రపతి

అని పేర్కొన్నారు. ఆయనను 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పిలుస్తారు. ఆయన ఆలోచనలు ఇప్పటికీ యువ తరాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తాయి అని తెలిపారు. యువత అబ్దుల్ కలం ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావంపై అప్రమత్తంగా ఉండండి

సైక్లోన్ స్పెషలాఫీసర్ పిడి డిఆర్ డిఎ శోభన్ బాబు

విశాలాంధ్ర-దొరవారి సత్రం : తుఫాను వల్ల కలిగే విపత్తులకు ముందస్తు చర్యలు చేపట్టాలని నియోజకవర్గ సైక్లోన్ స్పెషల్ ఆఫీసర్ పిడి డిఆర్డిఏ శోభన్ బాబు అన్నారు. మంగళవారం దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో వచ్చే విపత్తును ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పాడి పశువులు, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకుందామన్నారు. లోతట్టు ముప్పు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందుగానే సురక్షితమైన భవనాలకు చేర్చి వారికి కావలసిన వసతులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సైక్లోన్ ప్రభావం వల్ల గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చి ఆ సమస్యలను పునర్ధించడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వీరితోపాటు మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, తహసిల్దార్ శైలు కుమారి, ఏవో రఘురామయ్య, ఎస్సై అజయ్ కుమార్, మండల శాఖ అధికారులు ఉన్నారు.

ఎస్టీ కాలనీ పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - కార్వేటినగరం :కార్వేటినగరం పంచాయతీ పరిధిలోని చాకలి వాని గుంట ఎస్టీ కాలనీ, పద్మ సరస్సు ఎస్టీ కాలనీలోని పూరి గుడిసెలలో నివాసం ఉంటున్న లబ్ధిదారులతో తుఫాను ప్రభావం గురించి ఎంపీడీవో చంద్రమౌళి, ఇంచార్జ్ ఈవోపీఆర్డి జి నాగరత్నమ్మ అడిగి తెలుసుకుని తగు జాగ్రత్తలు చెప్పారు. అందులో మట్టి గోడలతో నివాసం ఉంటున్న వారిని పాఠశాలలో ఉండేలా పునర్వాసం చర్యలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పద్మ సరస్సు చేరువును పరిశీలించారు. ఎంపీడీవో వెంట కృష్ణయ్య,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోండి :సర్పంచ్

విశాలాంధ్ర -ఏర్పేడు: ఎండి పుత్తూరు పంచాయతీ పరిధిలో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు నీరు నిలవకుండా చూసుకోవలసిన బాధ్యత అందరు పై ఉందన్నారు. మంగళవారం గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ, సచివాలయ సిబ్బంది మరియు తెదేపా నాయకులు కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొనుటకు పర్యటించారు. వీధులలో వర్షపు నీరు నిల్వ ఉండుట గమనించి వెంటనే పారిశుద్ధ్య కార్మికులచే వర్షపు నీరు వెళ్లుటకు దారులు సుగమం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తుపాన్ కారణంగా ఎవ్వరికి ఏ ఇబ్బంది కలిగినా వెంటనే తెలియపరచాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందర వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోవాలని తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి చంద్రకళ సచివాలయ సిబ్బంది తెదేపా కమిటీ అధ్యక్షులు రమేష్ యాదవ్ తెదేపా నాయకులు వీరరాఘవులు,కేశవులు యాదవ్ సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులను విక్రయించ వద్దు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పాఠశాల పరిసరాల్లో గల దుకాణాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయించ కూడదని ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి దుకాణాల వద్దకు వెళ్లి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ 18ఏళ్ల లోపు వారికి, విద్యార్థులకు పొగాకు సంబంధ ఉత్పత్తులను విక్రయించకూడదన్నారు. గుట్కాలు, సిగరెట్లు, బీడీలు, పాన్ పరాగ్ వంటివి పాఠశాలకు 200 మీటర్ల దూరంలో అమ్మ రాదన్నారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు, మత్తు పానీయాలకు విద్యార్థులను దూరంగా ఉంచేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో వాటిని విక్రయించకుండా ఉండాలని ఆమె సూచించారు. ప్రతి దుకాణదారికి నోటీసు అందించారు. నిబంధనలు ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు, మాదక ద్రవ్యాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రాజకుమారి హెచ్చరించారు. దుకాణదారులు అందరూ ఇందుకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, శాంతి, మురళి, రమేష్ రెడ్డి, సుమతి, రజియా, మురళి, శ్రీనివాసులు, మల్లిఖార్జున, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : అల్పపీడన ద్రోణి కారణముగా కురుస్తున్న వర్షాలు బుధవారం నుండి మరింతగా పెరిగి భారి వర్షాలు కురిసే అవకాశం ఉండటం తో ముందు జాగ్రత్తలు తీసుకోవడం కోసం అన్నిశాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి సారధ్యంలో జరిగిన ఈ సమావేశంలో డీఎస్పీ చెంచుబాబు, తాసిల్దార్ నరసింహారావు,ఎంపీడీఓ ప్రమీల రాణి, స్పెషల్ ఆఫీసర్ శోభన్ బాబు, పోలీస్ శాఖా సి ఐ మురళీకృష్ణలు పాల్గొన్నారు.

నగల కోసం మహిళపై దాడి

విశాలాంధ్ర- రొంపిచెర్ల: బంగారు నగల కోసం యువకుడు ఒక మహిళపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన రొంపిచెర్ల పంచాయతీలోని వారణాసి వారి పల్లిలో మంగళవారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వారణాసి పలికి చెందిన శ్రీనివాసులు భార్య రోజా -30 మంగళవారం మధ్యాహ్నం పశువులు మేపుకునేందుకు సమీపంలోని వ్యవసాయ పొలాల వద్దకు వెళ్ళింది . ఆవుల దగ్గర మహిళ ఒకటే ఉందని గ్రహించిన అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ -21 బంగారు నగలు కోసం బీరు బాటలు పగలగొట్టి ఆ గాజు పెంకుల తో గాయపరిచారు. దీంతో ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి రక్తపు మడుగులో ఉన్న ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మెడపైన, చేతులపైన తీవ్ర గాయాలు చేయడంతో సుమారు 80 గుచ్చు పడ్డాయని తెలిపారు. శరీరం మొత్తం 30చోట్ల బలమైన ఘాట్లు దిగాయని అన్నారు. చికిత్స కోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు .ఈ విషయమై రొంపిచెర్ల పోలీసులను వివరణ కోరగా మాకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ సుబ్బారెడ్డి తెలియజేశారు గ్రామానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకుంటామని ఎస్సై సుబ్బారెడ్డి తెలిపారు.

వియత్నాం సదస్సుకు పేటశ్రీ



విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 21 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు వియత్నాంలో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ ఎడ్యుకేషన్ జరిగే అంతర్జాతీయ సదస్సులో ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి పరిశోధనా పత్రాన్ని సమర్పిస్తారు.'పవిత్ర పుణ్యక్షేత్ర తిరుపతి జానపద కళలు' అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పిస్తారు. వియత్నాం లోని రాజధాని నగరంలోని ఈ వర్సిటీ 'ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమెర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఇన్నోవేషన్స్ (ఐసెటి) 2029) మీద సదస్సు నిర్వహిస్తోంది. పేటశ్రీ గతంలో ఆస్ట్రేలియా, చైనా, శ్రీలంక, థాయ్ లాండ్, భూటాన్, ఇండోనేషియా, మలేషియా సదస్సుల్లో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఎస్వీయూనివర్సిటీ తెలుగు అధ్యయన శాఖలోని రిటైర్డ్ ప్రొఫెసర్ పేట శ్రీ నివాసులు రెడ్డి, తిరుపతి కథలు, కొండ కతలు, తిరుపతి గంగ జాతర, తిరువీధులు వంటి పాఠిక పుస్తకాలను ప్రచురించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గంగాధరనెల్లూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు మట్టి ఇళ్లల్లో పూరి గుడిసెల్లో ఉండకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో సురక్షితంగా ఉండాలని అదేవిధంగా ప్రజలు కూడా కరెంటు స్తంభాల కింద చెట్ల క్రింద ఉండకూడదని అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

విశాలాంధ్ర- పాలసముద్రం: ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఎంపీడీవో విద్యావతి అన్నారు మంగళవారం నాడు పాలసముద్రం పంచాయతీలోని సన్నగుంట ఎస్టి కాలనీ లో ఆమె పర్యటించారు ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను కారణంగా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అందువల్ల మట్టి ఇళ్లలో పూరి గుడిసెల్లో ఎవరు ఉండకూడదని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని అందులో అన్ని వసతులు ఏర్పాటు చేశామని లోతట్టు ప్రాంత ప్రజలను అందులోకి తరలించాలని అధికారులను ఆమె ఆదేశించారు అదేవిధంగా ప్రజలు కూడా చెట్ల క్రింద కరెంటు స్తంభాల క్రింద ఉండకూడదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సురక్షత ప్రాంతాల్లో ఉండాలి: సిఐ



విశాలాంధ్ర- కార్వేటి నగరం: ప్రస్తుతం బంగాళాకాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రభుత్వం చిత్తూరు జిల్లాను రెడ్ అలెర్టుగా ప్రకటించిందని సీ.ఐ హనుమంతప్ప తెలిపారు. మంగళవారం స్థానిక కోటచెరువును సందర్శించారు. అనంతరం సీ.ఐ మాట్లాడుతూ మోస్తారు నుంచి భారీగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని పాడుబడిన ఇళ్లలో నివాసాలు ఉండే వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసాలు ఉన్నవారు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తలదాచుకోవాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్పా బయటకు రాకూడదని, అవసరమైతే 9440900689, 9440900690 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

అభ్యాస వైకల్యాలపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - చంద్రగిరి: నిర్దిష్ట అభ్యాస వైకల్యాలపై భవిత సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీ పద్మావతీ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన వారిలోని లోపాలను వివరించారు. 5 రకాల లోపాలను వివరించిన ఆయన వైఫల్యాలను ప్రత్యేక శిక్షణ ద్వారా అధిగమించవచ్చని అన్నారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈడిఎస్ఎస్ టీచర్ కె.ఉదయ్ కుమార్, భవిత టీచర్స్ శ్యామలాదేవి, వెంకట రాజేశ్వరి,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో నడికుడి- శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను

భూసేకరణ పనుల పురోగతి వేగవంతంచేస్తాం

- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి : కేంద్ర ప్రభుత్వ ప్రగతి కార్యక్రమం పనుల పురోగతిపై ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న గారు కేంద్ర రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ప్రిన్సిపల్ సెక్రెటరీ రవాణా మరియు ఆర్ అండ్ బి కాంతిలాల్ దండే లతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లు, జెసిలతో మరియు సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో మంగళవారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించగా నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన పెండింగ్ పనుల పురోగతిపై తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం కార్యదర్శికి కలెక్టర్ వివరిస్తూ తిరుపతి జిల్లాలో నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న సుమారు 182 ఎకరాల డికేటి భూములకు సంబంధించిన పెండింగ్ అవార్డు పాసింగ్ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే తిరుపతి బైపాస్ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పురోగతి సాధిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచిస్తూ, పెండింగ్ నిధులపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు కలెక్టరేట్ భూ సేకరణ డిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా సూళ్లూరుపేట పట్టణంలోని వట్రపాలెం ప్రాంతాన్ని సులూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ వర్షాన్ని లెక్కచేయకుండా వట్రపాళ్యని సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు. పునరావస కేంద్రాలలో కావలసిన వసతులు ఏర్పాటు చేస్తున్నారని వర్షం తగ్గాక మీ మీ ప్రాంతాలకు తరలిస్తామని తెలిపారు. అధికారులందరూ పట్టణంలోని లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం కాని జరగకూడదని ముందు జాగ్రత్తగా వట్ర పాలెం నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపడుతున్నా మన్నారు. అలాగే మత్స్యకారులు కూడా వేటకు వెళ్లకూడదని, పట్టణ ప్రజల కూడా భారీ వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద ఉండకూడదని ,అవసరం ఉంటే తప్ప బయటకి ఎవరు రావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి ,ఏజీ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లుచేశాం

అందుబాటులో 30 మంది డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది - అంటురోగాలు రాకుండా అన్ని చర్యలు చేపట్టాం

క్లోరినేషన్ , నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నాం: కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి : తుఫాన్ ప్రభావంతో నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని, అందరూ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలకు ప్రత్యామ్నాయంగా చేసిన ఏర్పాట్లు గురించి మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులు తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సమర్థవం తంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నా మని అన్నారు. మురుగునీటి కాలువలు పొంగి పొర్లకుండా ఎక్కడిక్కడ చెత్త తొలగిస్తు న్నామని అన్నారు. డ్రైనేజీ, కాలువలు పొంగినా, వర్షాల వలన ఎటు వంటి ఇబ్బందులు ఉన్న హెల్ప్ లైన్ 0877 2256766 కి పిర్యాదు చేయచ్చునని అన్నారు. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని అన్నారు. ఎక్కడైనా కాలనీల్లో , ఇండ్లలో నీరు ఎక్కువగా చేరితే పంపింగ్ చేయడానికి మోటార్లతో సిద్ధంగా ఉన్నామని అన్నారు. మ్యాన్ హెూల్స్ ఉన్న దగ్గర తగు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు అంటురోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టిన వెంటనే బ్లీచింగ్ చేస్తామని అన్నారు. త్రాగునీటి శుభ్రత విషయంలో చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్, నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారు తమకు సమా చారం అందిస్తే పునరావాస కేంద్రాలకు తరలి స్తామని అన్నారు. చెట్లు పడిపోయే స్థితిలో ఉన్నా తమకు సమాచారం అందిం చాలని అన్నారు. కాలువలు, డ్రైనేజ్ లపై అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ఎక్కువగా నీరు రోడ్లపైకి వస్తున్నాయని అన్నారు. ఇటువంటి నిర్మాణాల తొలగింపుకు చర్యలు చేపడతామని అన్నారు. నీరు ఎక్కడైనా ఆగినా వాటిలో దోమలు లార్వా వృద్ధి చెందకుండా చేసేందుకు ఆయిల్ బాల్స్ సిద్దం చేశామని అన్నారు. దోమలు నివా రణకు అన్ని వార్డుల్లో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేస్తున్నామని అన్నారు. ఎటువంటి కఠిన పరిస్థితు లనైనా సమర్ధవంతంగా ఎదుర్కొని ప్రజల కు సాయం అందించేందుకు 30 మంది తో కూడిన ఎన్ డి.ఆర్.ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉన్నారని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమకు సమాచారం ఇస్తే వెంటనే వచ్చి సాయం అందిస్తామని చెప్పారు.

గ్రామాల అభివృద్దే అజెండాగా పల్లె పండుగ

- చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

పాకాల, దామలచెరువు పంచాయతీలకు 2కోట్లు 65 లక్షలు నిధులు

విశాలాంధ్ర - పాకాల : గ్రామాల అభివృద్ధి అజెండాగా తమ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నదని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని తెలిపారు. మంగళవారం పాకాల మండలంలోని పాకాల ,దామలచెరువు గ్రామ పంచాయతీలలో పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలలో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పోలిశెట్టివారిపల్లి,రాజీవ్ కాలనీ లలో సిమెంటు రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో గ్రామాలలో చోటు చేసుకున్న చీకట్లను పారదోలి అభివృద్ధితో వెలుగులు నింపటానికి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వడివడిగా అడుగులు వేస్తున్నదని తెలిపారు. గత ఎమ్మెల్యే 10 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి పనులను తాము అతి తక్కువ సమయంలోనే పూర్తి చేశామని గుర్తు చేశారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. పాకాల , దామలచెరువు పంచాయతీ ల లోని 28 హెబిటేషన్లను కలుపుకొని 2 కోట్ల 65 లక్షల రూపాయలు గ్రామాలలో అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, గ్రామాలలో ప్రజలకు అవసరమైన నీళ్లు, రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు, రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఏ అవసరం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, ఏ సమయంలోనైనా తనకు గాని,స్థానిక నాయకులకు గానీ తెలిపితే వెంటనే పరిష్కారం చూపుతామన్నారు. కలసికట్టుగా పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, సర్పంచ్ సునీత, టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు, అధికారులతో పాటు టిడిపి ,జనసేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

25 కిలోల గంజాయి స్వాధీనం

- నలుగురు గంజాయి విక్రయ ముఠా అరెస్ట్

విశాలాంధ్ర - కుప్పం : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి నివారణ చర్యలలో భాగంగా కుప్పం రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ కి అందిన విశ్వసనీయ సమాచారం తో, రాళ్ళబుదుగురు ఎస్ఐ నరేష్ , గుడిపల్లి ఎస్ఐ శ్రీనివాసులు , వారి సిబ్బందితో కలిసి గంజాయి విక్రయానికి పాల్పడుతున్న రామకుప్పం మండలం 89 పెద్దూరు కు చెందిన ధనరాజ్, అంజప్ప లను అరెస్ట్ చేశామని, అదే విదంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి కి చెందిన ఎం . లోకేష్, సి . ఆదికేశవులను 15-10-2024, ఉదయం 11-00 గంటలకు, రామకుప్పం మండలం, 89 పెద్దూరు పొలాలలో అరెస్టు చేయడం జరిగింది అని కుప్పం డిఎస్పీ పార్థ సారథి తెలిపారు. వారి వద్ద నుండి 250 గ్రాముల ఎండిన గంజాయి, 25 కిలోల పచ్చి గంజాయి ఆకు తో పాటు రూ. 1,000/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. దాడులలో పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ. 2,50,000/- గా ఉంటుందన్నారు. ఈ దర్యాప్తులో ధనరాజ్ అనే వ్యక్తి తన మామకు చెందిన పొలంలో గంజాయి మొక్కలను పెంచి, తన మామ అంజప్ప ద్వారా గంజాయి పొడిని విక్రయించేవాడు అని విచారణలో తెలిందన్నారు. అంజప్ప నుండి శాంతిపురం మండలానికి చెందిన లోకేష్, ఆదికేశవులు గంజాయిని అక్కడ నుండి తెచ్చుకొని, కుప్పం పరిసర ప్రాంతాల్లో విక్రయించేవారని అన్నారు. కుప్పం సబ్ సబ్ డివిజన్ లో ఎక్కడైనా గంజాయి విక్రయం సరఫరా జరుగుతున్నట్టు తెలిస్తే వాటిని నిర్మూలించి, గంజాయి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, గంజాయిని పూర్తిగా నిర్మూలించడానికి మా వంతు కృషి చేస్తున్నాము అని కుప్పం డి ఎస్ పి పార్థ సారథి అన్నారు.